యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం



కొవ్వూరు సద్గురు హైస్కూల్లో యోగాసనాలు వేస్తున్న చిన్నారులు



చాగల్లు హైస్కూల్‌లో యోగా గుర్తు ఆకారంలో ఉన్న విద్యార్థులు



తాళ్లపూడి పాఠశాలలో యోగాసనాలు వేసిన విద్యార్థులు

- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పలువురు వక్తలు
- యోగా గురువులకు సత్కారం

కొవ్వూరు: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, సంస్థల్లో జరిగిన కార్యక్రమాల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ యోగాసనాలు వేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కొవ్వూరు పట్టణంలోని సత్యవతినగర్‌లో సద్గురు హైస్కూలు ప్రాంగణంలో పీఈటీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల యోగసనాలు వేశారు. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను గురించి వివరించారు. యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని వక్తలు సూచించారు. స్కూలు కరస్పాండెంట్ కంఠమణి కీర్తిశ్రీ, కౌన్సిలర్ కంఠమణి రమేష్, డైరెక్టర్ పాలెంపాటి వెంకటరత్నం, సత్యనారాయణ పాల్గొన్నారు. శ్రీచైతన్య స్కూలులో యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్ఎస్‌వీవీ మధుబాబు, డీన్ ఎస్.కృష్ణ, సీహెచ్ ఏవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. భాష్యం స్కూల్‌లో కరాటే శిక్షకురాలు ఆకుల రాధా ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు.

చాగల్లు: మండలంలో యోగా డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వేసిన యోగాసనాలు అందరిని ఆకట్టుకున్నాయి. హెచ్ఎం పి.వీర్రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుద్ధయోగ హెల్త్ ఫౌండేషన్ ఇన్‌స్ట్రక్టర్ టి.ప్రేమ్‌చంద్, ఎస్సై సీహెచ్‌వీ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: నిరంతర యోగా సాధన, ధ్యానం చేయడం ద్వారా మెదడులో సానుకూల మార్పులు కలుగుతాయని యోగా గురువు నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడిలో గాయత్రి యోగా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వివిధ ఆసనాలు వేశారు. వైస్ ఎంపీపీ కోదాటి కనకం, హెచ్ఎం సుబ్బలక్ష్మి, నాయకుడు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే మంచి వ్యక్తిత్వం

నిడదవోలు రూరల్: యోగాతో మనస్సు ప్రశాంతంగా ఉండడంతో పాటు ఉత్తమ ఆలోచనలు వచ్చి మంచి వ్యక్తిత్వం అలవడుతుందని హెచ్ఎం డీఎస్‌వీఎస్ ప్రసాద్ అన్నారు. పురుషోత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆయన యోగాసానాలు చేయించారు. పాఠశాల పీడీ ఎన్‌టీ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిడదవోలు: పట్టణంలో జెడ్పీ బాలికల హైస్కూల్‌లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా గురువు సానేపు సుబ్బారావు యోగాసనాల ప్రయోజనాలను వివరించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక, మానసిక ఆరోగ్యాలను కాపాడుకుంటూ మెరుగైన జీవనాన్ని గడుపవచ్చునన్నారు. అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన విద్యార్థినులు వేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం సీహెచ్ పద్మ, పీడీ శాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగా గురువు సుబ్బారావుకు సన్మానం

నిడదవోలు: స్థానిక మదనగోపాలస్వామి ఆలయంలో నిడదవోలు వాసవీక్లబ్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యోగా గురువు సానేపు సుబ్బరావు మహిళలచే యోగాసనాలు వేయించారు. అనంతరం 16 ఏళ్ల నుంచి 20 వేల మందికి పైగా ఉచిత యోగా శిక్షణ ఇచ్చిన యోగా గురువు సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయవరపు లక్ష్మీ, దివ్వెల ఫణిమాధురి, వంకాయల వాసవి, ఉదయగిరి మణి, జల్లూరి నాగపుష్పవతి, పెనుగొండ రజని, ఉద్దగిరి సత్యవతి పాల్గొన్నారు.

బౌద్ధధమ్మ పీఠంలో..

ఉండ్రాజవరం: మండల కేంద్రమైన ఉండ్రాజవరం బౌద్ధధమ్మ పీఠంలో మైత్రేయ బుద్ధ విహారం యోగశాలలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బౌద్ధ భిక్షువు బంతె అనాలియో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ శిక్షకుడు రెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో యోగ సాధకులతో యోగాసనాలు వేయించారు. జి.సత్యనారాయణ, జయరాం, రమాదేవి మాట్లాడుతూ వారి యోగ అనుభవాలను సాధకులతో పంచుకున్నారు.

వాడవాడలా యోగా దినోత్సవం

దేవరపల్లి: స్థానిక అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ హైస్కూలు, గ్రామ సచివాలయం వద్ద యర్నగూడెంలో బొల్లిన గంగరాజు జెడ్పీ హైస్కూలు, రామన్నపాలెంలోని జెడ్పీ హైస్కూల్‌లో యోగా దినోత్సవం నిర్వహించారు. యోగసాధన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని, అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని వ్యాయామ ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజు, తహసీల్దార్ ఎం.రామకృష్ణ, ఎంఈఓలు తిరుమలదాస్, అప్పారావు, సర్పంచ్ కడిమి వీరకుమారి, హెచ్ఎం శ్రీలక్ష్మి, శ్రీవాసవి, రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



యర్నగూడెం జెడ్పీ హైస్కూల్లో యోగా చేస్తున్న విద్యార్థులు



యోగా గురువు సానేపు సుబ్బరావును సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

క్లుప్తంగా

ఈవోపీఆర్డీగా శ్రావణ్‌కుమార్



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రావణ్‌కుమార్

చాగల్లు: మండల పంచాయతీ విస్తరణాధికారి(ఈవోపీఆర్డీ)గా శ్రావణ్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదలీల్లో భాగంగా ఏలూరు జిల్లా కలిదిండి మండలం నుంచి ఇక్కడికి వచ్చారు. ఆయనను ఎంపీపీ మట్టా వీరాస్వామి, ఎంపీడీవో బి.రాంప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

రేపు మండల స్థాయి క్రీడా పోటీలు

తాళ్లపూడి: వైఎస్సార్ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం కోసం విద్యార్థులను ఎంపిక చేయడానికి శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వెంకట రమణ తెలిపారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంఈవో, ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 23న మండల స్థాయి పోటీలు, 24న జిల్లా స్థాయి పోటీలు ఉంటాయన్నారు. నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని, లాంగ్ జంప్, పరుగు పందాలు తదితర పోటీలు ఉంటాయన్నారు. ఎంఈవో వై.సత్యనారాయణ, రెండో ఎంఈవో సీహెచ్ నెహ్రూజీ, వ్యాయామ ఉపాధ్యాయులు విజయ కుమార్, రామచల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఉండ్రాజవరం: దాతలు అందించిన పుస్తకాలతో విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పేరెంట్స్ కమిటీ చైర్మన్ టి.బాలాజీ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల-1లో విద్యార్థులకు బుధవారం పుస్తకాలను పంపిణీ చేశారు. తణుకుకు చెందిన దాత యన్నమని నారాయణరావు ఆర్థిక సాయంతో రూ.10వేలు విలువ చేసే పుస్తకాలను విద్యార్థులకు సమకూర్చారు. కేశవస్వామి గుడి ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, వైసీపీ నాయకులు దొనేపూడి సుధాకర్, పాఠశాల హెచ్ఎం ఎం.తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

పెరవలి: కానూరులో అనారోగ్యంతో ఆలపాటి సత్యనారాయణ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకంలో తక్షణ ఖర్చులకు రూ.10వేలను సర్పంచ్ బావన మధు, వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం అందించారు. ఈ బీమా పథకంలో మంజూరైన లక్ష రూపాయాల్లో మిగిలిన రూ.90 వేలు వారం రోజుల్లో నేరుగా లబ్ధిదారుడి ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. మాజీ సర్పంచ్ అంబటి బ్రహ్మయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ తోట సురేష్ పంచాయితీ కార్యదర్శి రాంబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

చాగల్లు: ఊనగట్ల గ్రామంలో అప్పుల బాధ తాళలేక వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై సీహెచ్‌వీ రమేష్ తెలిపారు. గ్రామానికి చెందిన కౌలు రైతు గూడపాటి రంగారావు(62) సోమవారం రాత్రి పురుగుమందు తాగాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు అతనిని చాగల్లులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రంగారావు బుధవారం ఉదయం మృతి చెందినట్టు ఎస్సై తెలిపారు. మృతుడు రంగారావు ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడన్నారు. మృతుని కుమారుడు సురేష్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నిడదవోలు: పట్టణ శివారున ఉన్న డంపింగ్ యార్డులో రూ.3.29 కోట్లతో ఏర్పాటు చేసిన లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు ముఖ్య అతిథిగా ప్రారంభిస్తారని మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని, చిన్నారులకు పౌష్టికాహార కిట్లను అందజేస్తారని కమిషనర్ తెలిపారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో రాంప్రసాద్

చాగల్లు: ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ఎంపీపీ చెల్లింకుల శ్రీవిజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో బి.రాంప్రసాద్ మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి మండలంలో 18 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ నెల 24వతేదీ నుంచి 30వరకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, అర్హత ఉన్నా అందని వారి వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి, ఎంపీటీసీలు ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల విజయకుమారి, ఎస్‌కే పాషా, ముళ్లపూడి గంగాభవాని, సర్పంచులు కొయ్యే మణి, ఉన్నమట్ల మనశ్శాంతి, కుడప రాంబాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవా సంస్థ నూతన కార్యవర్గం

ఉండ్రాజవరం: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎస్.రామచంద్రారెడ్డి ఆశయాలు నెరవేరేలా మానవతా సభ్యులు కృషి చేయాలని ఆసంస్థ జిల్లా కన్వీనర్ బోయపాటి రామలక్ష్మి అన్నారు. పాలంగిలో మానవత మండల కార్యాలయం భవనం వద్ద బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 2023-24 సంవత్సరానికి మండల శాఖ మానవత అధ్యక్షుడిగా కడలి మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులుగా కఠారి సిద్దార్థ రాజు, సుంకవల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా వీవీఎస్ఎన్ ప్రసాద్, కోశాధికారిగా కంటిపూడి లక్ష్మీపతి, ఈసీ సభ్యులుగా కోడూరి శ్రీనివాసరావు, అయిశెట్టి విజయరావు, మన్నె శ్రీనివాస రావు, ఉన్నమట్ల శ్రీను ప్రమాణ స్వీకారం చేయించారు.

నేడు గోపాలపురంలో 'ఆణిముత్యాలు'

దేవరపల్లి: గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం ఆణిముత్యాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరుగనున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు.

సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యం



అట్లపాడులో బంగారుకొండ కిట్లు అందజేస్తున్న నిడదవోలు జెడ్పీటీసీ సూరిబాబు

నిడదవోలు రూరల్: పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేయడమే లక్ష్యంగా బంగారు కొండ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. మండలంలోని తిమ్మరాజుపాలెంలో పల్లారావు, అట్లపాడులో జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు చిన్నారుల తల్లులకు బంగారుకొండ కిట్లు బుధవారం అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ దాతల భాగస్వామ్యంలో బాలమిత్ర ద్వారా పిల్లల పోషణ దత్తత స్వీకరణకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ ముప్పిడి చంద్రశేఖర్, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ఎస్ వీవీ తమ్మారావు, పడాల శ్రీనివాస్, నాయకులు కోపెల్ల సత్యనారాయణ, కారింకి బాబి, అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నిడదవోలు: స్థానిక ఎస్వీఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బీఏ ఎకనామిక్స్, బీఎస్సీలో మ్యాథ్స్, కెమిస్ట్రీ, బోటని, బీకాం జనరల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం ఈనెల 24వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వరదల సమయంలో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష



మద్దూరులంక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగరాజు నాయక్

కొవ్వూరు: ఈ ఏడాది వర్ష కాలంలో గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ రెవెన్యూ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందున నదీ పరివాహక ప్రాంతంలో జనాలు స్నానాలకు దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నది మధ్యలో, లంక భూముల్లో ఉన్న పశువులను ముందుస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. సంబంధిత పశువుల యాజమానులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయాలని, అలసత్వం వహిస్తే యానిమల్ క్యూయల్టీ యాక్టు-1060 ఐపీసీ 428, 429 ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. గోదావరి నది తీరం పొడవునా బలహీనంగా ఉన్న ప్రదేశాల్లో వేసేందుకు 5వేల ఇసుక బస్తాలను సిద్ధం చేయాలని ఏజీఆర్‌బీ అసిస్టెంట్ ఇంజినీర్, రివర్ కన్జర్వేటర్ ధవళేశ్వరం వారికి లేఖ ద్వారా సూచించారు. అనంతరం మద్దూరులంకలో గోదావరి వరదకు కోతకు గురైన ప్రాంతాన్ని తహసీల్దార్ పరిశీలించారు.

అంకితభావంతో పని చేస్తేనే గౌరవం



పెరవలి ఈఓపీఆర్డీని సన్మానిస్తున్న ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, కార్యదర్శులు

పెరవలి: అంకితభావంతో పని చేస్తేనే గౌరవమర్యాదులు ఉంటాయని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం బదిలీపై వెళుతున్న ఈఓపీఆర్డీ నర్సింహమూర్తికి వీడ్కోల్ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుందన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ రమేష్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఎంపీపీ కార్చెర్ల ఈఓపీఆర్డీ నర్సింహమూర్తికి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అరిగెల వేణుగోపాల్, శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, రాంబాబు, చక్రవర్తి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలపై దాడులు

తాళ్లపూడి: బాలకార్మికుల నిర్మూలనకు కార్మిక శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బజార్ సెంటర్‌లో బుధవారం దాడులు నిర్వహించారు. వివిధ దుకాణాలలో బాల కార్మికులు పని చేస్తున్నారా అన్న దానిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తోట వీరబాబు కూరగాయల దుకాణంలో సుంకర ప్రసన్నకుమార్ అనే బాలుడు పని చేస్తుండడంతో యజమానిపై కేసు నమోదు చేసినట్టు కార్మిక శాఖాధికారి శేఖర్ తెలిపారు. బాలలతో పని చేయించడం చట్టరిత్యా నేరమన్నారు. అలాగే బడిఈడు పిల్లలతో భిక్షాటన చేయించినా చర్యలు తీసుకుంటమన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు